

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి




# ఆరోగ్యశ్రీ, బియ్యం కార్డు, పింఛను, ఇళ్లపట్టాలు

# ఇకపై యేడాదిలో రెండు సార్లు

పింఛను కార్డు, బియ్యం కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు, ఇళ్ల పట్టాలకు యేడాది పొడవునా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ప్రతి సంవత్సరం జూన్ మరియు డిసెంబరులో మాత్రమే అర్హులకు పింఛను కార్డులు, బియ్యం కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులతో పాటు ఇళ్లపట్టాలను జారీ చేస్తారు.













## షెడ్యూల్ ఇలా ఉంటుంది

### జూన్ నెల

- డిసెంబరు 1 నుంచి మే 31 వరకు వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- మే 31 నాటికి దరఖాస్తు చేసుకుని అర్హత సాధించిన వారికి జూన్ నెలలో ఫలాలు అందుతాయి.

### డిసెంబరు నెల

- జూన్ 1 నుంచి నవంబర్ 30 వరకు వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- నవంబరు 30 నాటికి దరఖాస్తు చేసుకుని అర్హత సాధించిన వారికి డిసెంబరు నెలలో ఫలాలు అందుతాయి.

## బియ్యం కార్డు, వైఎస్ఆర్ ఫించన్ కానుక, ఇళ్ల పట్టాల పంపిణీ పథకాలకు అర్హతలు

- గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి కుటుంబ ఆదాయం నెలకు 10వేల రూపాయల లోపు ఉండాలి. అదే పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికైతే కుటుంబ ఆదాయం నెలకు 12 వేల రూపాయల లోపు ఉండాలి.
- కుటుంబానికి 3 ఎకరాలకు మించకుండా మాగాణి భూమి ఉండాలి. అదే మెట్ట భూమి అయితే 10 ఎకరాలు మించకూడదు. రెండూ కలిపినా 10 ఎకరాలు దాటకుండా ఉండాలి.
- కుటుంబంలో ఎవరికైనా నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు (టాక్సీ, ట్రాక్టర్, ఆటోలకు మాత్రం మినహాయింపు).
- కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి కానీ పింఛను దారుడు కానీ అయి ఉండకూడదు.
- సొంత ఇల్లు అయినా అద్దె ఇల్లు అయినా కరెంటు బిల్లు మాత్రం నెలకు 300 యూనిట్లకు మించకూడదు.
- పట్టణంలో ఇల్లు కానీ ఇతర భవనం కానీ 1000 చదరపు అడుగుల (ప్లింత్ ఏరియా)కు మించి ఉండకూడదు.
- కుటుంబంలో ఏ ఒక్కరూ ఆదాయపన్ను చెల్లించే పరిధిలోకి ఉండకూడదు.

## వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకానికి అర్హతలు

- కుటుంబానికి 12 ఎకరాలకు మించకుండా మాగాణి భూమి ఉండాలి. అదే మెట్ట భూమి అయితే 35 ఎకరాలు మించకూడదు. రెండూ కలిపినా 35 ఎకరాలు దాటకుండా ఉండాలి.
- 5 లక్షల రూపాయలు లేదా అంతకన్నా తక్కువ కుటుంబ వార్షిక ఆదాయం కలిగినవారు అర్హులు. 5 లక్షల లోపు ఆదాయపన్ను చెల్లిస్తున్న కుటుంబాల వారు అర్హులు.
- ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదు అలాగే పింఛనుదారుడు అయి ఉండకూడదు.
- ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, పార్ట్ టైం ఉద్యోగులు, శానిటరీ వర్కర్లు, గౌరవ వేతనం ఆధారంగా పనిచేసే ఏ ఇతర ఉద్యోగులైనా సంవత్సరానికి 5 లక్షలలోపు ఆదాయం కలిగి ఉండాలి.
- పట్టణాల్లో ఇల్లు కానీ ఇతర భవనం కానీ 3000 చదరపు అడుగుల (ప్లింత్ ఏరియా)కు మించి ఉండకూడదు.

**1902**
సలహాలు, సూచనలు మరియు ఫిర్యాదుల కొరకు టోల్-ఫ్రీ నెంబర్

## గ్రామ వార్డు సచివాలయాల శాఖ